This Question Paper contains 4 Printed Pages
+ two outline maps of **India & World**.

**21T/22T(A)**

# SOCIAL STUDIES

*(Telugu version)*

**Parts A and B**

***Time : 3 hours]*** ***[Maximum Marks : 80***

**సూచనలు :**

1. ప్రశ్నలను బాగా చదివి అర్థం చేసుకొని జవాబులు రాయండి.
2. ***Part - A*** లో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను మీకు ఇచ్చిన జవాబు పత్రంలో వ్రాయండి.
3. ***Part - A*** జవాబు పత్రానికి పటాన్ని జతచేయండి.
4. ***Part - B*** ని, ***Part - A*** జవాబు పత్రానికి జతచేయండి.
5. ***Part - A, I, II*** మరియు ***III*** విభాగాలను కలిగి ఉంటుంది.
6. ప్రతి విభాగంలో ఇచ్చిన సూచనలను అనుసరించి సమాధానాలను స్పష్టంగా వ్రాయండి.

---

## PART - A

***Time : 2 hours 30 min.*** ***Marks : 60***

### SECTION - I

**6 × 2 = 12**

**సూచనలు :**

*(i)* అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు 3–4 వాక్యాలలో సమాధానం రాయండి.

*(iii)* ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

1. భారతదేశంలో జనసాంద్రతను ప్రభావితం చేసే అంశాలేవి?
2. జాతీయ ఆహార భద్రత చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలేవి?
3. డా. B.R. అంబేద్కర్‌లో నీకు నచ్చిన గుణం ఏది? కారణాలు రాయండి.
4. ప్రస్తుతం రాజకీయ పార్టీలు తరచుగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం వలన కలిగే పరిణామాలు రాయండి.

5. తెలంగాణా అవుట్‌లైన్ పటం గీయండి.

6. క్రింది పట్టికను పరిశీలించి A మరియు B ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**పట్టిక : భారతదేశంలో పరిశ్రమలవారీగా కార్మికుల వివరాలు, 2017-2018(%)**

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 59.8 | 6.6 | 40.7 | 57.2 | 44.6 |
| పారిశ్రామిక రంగం | 20.4 | 34.3 | 26.4 | 17.7 | 24.4 |
| సేవల రంగం | 19.8 | 59.1 | 32.8 | 25.2 | 31.0 |

A. పై పట్టిక దేనిని గురించి తెలుపుతుంది?

B. వ్యవసాయ రంగంలో ఉపాధి వాటా ఎందుకు తగ్గలేదు?

## SECTION - II 6 × 4 = 24

**సూచనలు :**

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు 5-6 వాక్యాలలో సమాధానం రాయండి.

(iii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

7. ఒక ప్రాంతం నివాసంగా మారడానికి దోహదం చేసే మౌలిక విషయాలు ఏవి? వాటి గురించి వివరించండి.

8. 1975-85 మధ్య కాలంలో భారతదేశ ప్రజాస్వామ్యంలో వచ్చిన మార్పులు ఏవి?

9. సేంద్రీయ వ్యవసాయ అవసరాన్ని తెలుపుతూ ఒక కరపత్రం తయారు చేయండి.

10. క్రింది పేరాను చదివి, వ్యాఖ్యానించండి.

నిర్వహణ పెట్టుబడి కోసం చాలామంది చిన్న రైతులు అప్పు చేయాల్సి ఉంటుంది. వాళ్ళు పెద్ద రైతుల నుంచి కానీ, వడ్డీ వ్యాపారస్తుల నుంచి కానీ, సాగుకు అవసరమయ్యే వివిధ ఉత్పాదకాలను సరఫరా చేసే వ్యాపారస్తుల నుంచి కాని అప్పు తీసుకుంటారు. ఇటువంటి అప్పుల మీద వడ్డీ చాల ఎక్కువగా ఉంటుంది.

11. క్రింది వాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

(1) వాషింగ్టన్

(2) జపాన్

(3) కాంగో

(4) ఇటలీ

12. ఈ క్రింది పట్టికను పరిశీలించి, విశ్లేషించండి.

**సాగునీటి క్రింద ఉన్న నికర విస్తీర్ణం, లక్షల హెక్టార్లలో**

| ప్రాంతం | *1955 - 56* | *2006 - 07* | వృద్ధి శాతం |
|---|---|---|---|
| ఆంధ్ర | 17 | 23 | 135 |
| తెలంగాణా | 7 | 19 | 257 |

## SECTION - III

**4 × 6 = 24**

**సూచనలు :**

*(i)* ఏవైనా **4** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు 8-10 వాక్యాలలో సమాధానం రాయండి.

*(iii)* ప్రతి ప్రశ్నకు **6** మార్కులు.

13. హిమాలయాలను వర్గీకరించి, వాటి గురించి వివరించండి.

14. భారతదేశం, చైనా మధ్య గల సంబంధాలను వివరించండి.

15. నేటికీ అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న కార్మికుల పని పరిస్థితులు మెరుగుపడక పోవడానికి కారణాలు ఏమిటి? తగిన పరిష్కార మార్గాలు సూచించండి.

16. క్రింది పేరాను చదివి, మీ అభిప్రాయాన్ని రాయండి.

భారతదేశ మంతటా భూసంస్కరణలు మనఃస్ఫూర్తిగా అమలు చెయ్యలేదు. జమీందారీ వ్యవస్థను రద్దు చేసారు కానీ, భూమిలేని వాళ్ళకి భూపంపిణీ జరగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ధనికులు, శక్తిమంతులు భూమిలోని అధిక భాగాలపై నియంత్రణ కొనసాగిస్తూనే ఉన్నారు.

17. భారతదేశ పటంలో క్రిందివానిని గుర్తించండి.

(1) మాల్వా పీఠభూమి

(2) గోదావరి నది

(3) సర్కార్ తీరం

(4) తక్కువ జనసాంద్రత గల రాష్ట్రం

(5) చండీఘర్

(6) బీహార్

18. క్రింది బార్‌గ్రాఫ్‌ను పరిశీలించి, విశ్లేషించండి.




1880-1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు
(మూలం : టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు, లండన్, 1978)